
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







బుధవారం, ఆగస్టు 12, 2026 పేజీలు: 4

## చిన్నారులకు మెరుగైన
# పోషకాహారం అందించాలి

-అంగన్‌వాడీల్లో పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలి
-కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి)**

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న పోషకాహారం,ఆరోగ్య సేవలు సక్రమంగా అంలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలోని అంగన్వాడీకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించి అంగన్వాడీ కేంద్రంలో నమోదైన చిన్నారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పిల్లల వయస్సుకు అనుగుణంగా వారి ఎత్తు,బరువు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించి ఇందుకోసం అందుబాటులో ఉన్న ఎత్తు,బరువు కొలిచే పరికరాలను పరిశీలించి చిన్నారుల శారీరక ఎదు

గుదలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, వయస్సుకుతగ్గ ఎత్తు,బరువు లేని పిల్లల్ని గుర్తింవారికి అవసరమైన అదనపు పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించాలన్నారు.అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందిస్తున్న బాలామృతంపై కలెక్టర్ వివరాలు తెలుసుకుని బాలామృతం

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను
# ఘనంగా నిర్వహించాలి



**గద్వాల (ప్రజాజ్యోతి)**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు- చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళ వారం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహి ంచారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిం చనున్న ఈ వేడుకకు సంబంధించి వేదిక, పారిశుధ్యం, త్రాగు నీరు, సీటింగ్, తదితర ఏర్పాట్లను పక్కాగా చేసుకొ ?వాలని సూచించారు. ఎలాంటి లోటు-పాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వివిధ శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు- చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవ ంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడా లన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు- చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలన్నారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## వేరుశనగ నూనె ప్రాసెసింగ్ యూనిట్‌కు
# స్థలం కేటాయించాలి



**నారాయణపేట (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం పరిశీలించారు.మండల మహిళా సమాఖ్య కార్యాలయం పక్కన ఉన్న భవనంలో 2019 సంవత్సరం నుంచి సీజన్‌వారీగా మహిళా సమాఖ్య సభ్యులు సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌ను నిర్వహిస్తున్నట్లు- డీపీఎం జయన్న కలెక్టర్‌కు వివరించారు. యూనిట్ ద్వారా వచ్చిన లాభాలు, మహిళలకు కల్పించిన ఉపాధి అవకాశాలతో పాటు- యూనిట్‌లో తయారు చేసిన సీతాఫలం గుజ్జును విదేశాలకు సైతం ఎగుమతి చేసినట్లు- తెలిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రస్తుత సీజన్‌లో కూడా సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌ను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఉన్న భవనంలో సీతాఫలాలను నిల్వ చేసేందుకు, అవసరమైన ఫ్రిజ్‌లను ఏర్పాటు- చేసేందుకు స్థలం సరిపోవడం లేదని మహిళా సమాఖ్య సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. యూనిట్ నిర్వహణకు అనువుగా పెద్ద గోదాం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని

## ఆరుతడి, పామాయిల్, కూరగాయల పంటలు
# సాగు చేసుకోవాలి



### ఆరుతడి, పామాయిల్, కూరగాయల పంటలు

# సాగు చేసుకోవాలి

**వనపర్తి (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని, రాబోయే రెండు నెలల్లో దీని ప్రభావం మరింత పెరిగి వర్షాలు తగ్గి పోయే ప్రమాదం ఉందని, అందువల్ల రైతులు ఆలోచించి ఆరుతడి, పామాయిల్, కూరగాయల పంటలు సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రైతులను సూచించారు. ప్రతి మంగళ వారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దమందడి రైతు వేదికలో రైతులకు శాస్త్రజ్ఞులద్వారా కల్పిస్తున్న అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతము నీళ్లు వస్తున్నాయి కదా అని తొందరపడి వరి నాళ్ళు వేసుకోవద్దని రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే ప్రమాదం ఉన్నట్లు- శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నట్లు- రైతుల దృష్టికి తీసుకువచ్చారు.గత సంవత్సరం పెద్దమందడి మండలంలో ఆగస్టు నాటికి 100 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయలేదని ఈ సంవత్సరము కేవలం 76 సెంటీ-మీటర్లు మాత్రమే వర్షపాతం నమోదైనట్లు- తెలిపారు. గత సంవత్సరం పెద్దమందడి మండలంలో 22 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తే 18,000 ఎకరాల్లో వరి పంట సాగు చేసినట్లు- గణాంకాలు తెలిపారు. కానీ ఈ సంవత్సరం వరి సాగుకు సరైన నీళ్లు వచ్చే అవకాశం లేదన్నారు. భూగర్భజలాలు సైతం గణనీయంగా తగ్గిపోతున్నాయని, రానున్న రోజుల్లో భూగర్భ జలాలు మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే పెద్దమందడి మండల రైతులు తెలివిగా ఆలోచించి ఆరుతడి పంటలైన వేరుసెనగ, మినుములు, కూరగాయలు, పామాయిల్ సాగు చేసుకొని ఇతర మండలాలకు మార్గనిర్దేశం చేయాలని కోరారు.ఆరుతడి పంటలకు అవసరమైన మేలురకం, లాభదాయకమైన విత్తనాలు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పోస్తున్నట్లు- తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ పామాయిల్ సాగు కొరకు ప్రభుత్వము అత్యధికంగా సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందని, రైతులు పామాయిల్ సాగు చేసుకుని అత్యధికంగా లాభాలు అర్జించాలని సూచించారు. వరి సాగుకు ఒక ఎకరాకు వాడే నీటితో పామాయిల్ పంటను మూడు ఎకరాలు సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. పామాయిల్ దిగుబడి ఎకరానికి ఐదు నుంచి ఏడు టన్నులు వస్తుందని, ఇప్పటికే పామాయిల్ సాగు చేసిన రైతులు ప్రతి నెల లక్షల్లో లాభాలు ఆర్జిస్తున్నట్లు- తెలిపారు. కూరగాయల సాగుకు సైతం ప్రభుత్వం ఎకరానికి 9600 సబ్సిడీ ఇస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకొని కూరగాయలు పండించి లాభాలు ఆర్జించవచ్చన్నారు. రైతుల తరపున వెంకట రెడ్డి, రైతు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత ఐదు సంవత్సరాల కంటే ముందు ఆరు తడి పంటలే వేసుకునే వారిని కానీ జిల్లాకు సాగునీరు విస్తృతంగా ఇవ్వడం వల్ల ఇలాంటి కష్టం లేని వరి సాగుకు రైతులు అలవాటు- పడిపోయారని తెలియజేశారు. వరి పంటకు మంచి గిట్టు-బాటు- ధర తో పాటు- ప్రభుత్వం బోనస్ ఇవ్వడం జరుగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో రైతులు వరి సాగు కాకుండా వేరే పంటలు ఎందుకు సాగు చేస్తారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆరుతడి పంటల విత్తనాలు మేలు రకం ఇవ్వడంతో పాటు- వీటికి కూడా బోనస్ చెల్లించాలని కోరారు. నాణ్యమైన వేరుసెనగ విత్తనాలు అందిస్తే రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గుచూపుతారని అన్నారు. మండల వ్యవసాయ అధికారి సైదులు సర్పంచ్ సూర్యగంగమ్మ సైతం మాట్లాడి రైతులకు ఆరుతడి పంటల వైపు వెళ్లాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి సూర్య గంగమ్మ రవి. తహసిల్దార్ మల్లికార్జున్, ఎంపీడీఓ పర్ణిత, మాజీ సింగల్ విండో చైర్మన్ సత్యారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య సేవలు మెరుగుపర్చాలి!

### -పశువులకు సకాలంలో వైద్యం అందాలి
### -జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ :: ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి)**

పశుసంపద పరిరక్షణతో పాటు పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా పశు వులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలోని పశు వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈసందర్భంగా పశువులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి పశుసంవర్ధక శాఖ సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలు,పశువులకు నిర్వహిస్తున్న చికిత్సలు,అందుబాటులో ఉన్న మందులు తదితర అంశాలపై వివరాలను తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలను,వైద్య సేవల నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు.పశువులకు వైద్యం కోసం రైతులు ఆసుపత్రికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే వైద్యసేవలు అందించాలని అధికారులకు పశువుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపడుతూ,పాడి రైతులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.మండల పరిధిలోని ప్రస్తుతం ఉన్న పశువుల సంఖ్య,వాటి వివరాలు, పశువుల ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మండలంలోని పశువుల సంఖ్యకు సంబంధించిన రికార్డుల ను పరిశీలించి పశువుల యజమానుల వివరాలు ఎంతవరకు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు ఇప్పటివరకు పశువులకు సంబంధించిన రైతుల ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన విధానం, ఎన్ని వివరాలు నమోదు కావాల్సి ఉంది,గ్రామాల వారీగా నమోదు ప్రక్రియ ఎలా కొనసాగుతోందనే విషయాలను పశువులు, వాటి యజమానులకు సంబంధించిన వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు అందించే సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే పశువులు,రైతులకు సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అందుకు ఆధార్, పశువుల వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మండల పరిధిలోని గ్రామాల వారీగా పశువుల వివరాలను సేకరించి,నమోదు కాని రైతుల వివరాలను గుర్తించి వారికి సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు.





పశుసంపద రైతుల జీవనోపాధికి కీలకమైనదని,పశువులకు సకాలంలో వైద్యసేవలు అందించడం ద్వారా రైతులకు ఆర్థిక నష్టాన్ని నివారించవచ్చుని,పశు వులకు వ్యాధులు సోకినప్పుడు ఆలస్యం చేయకుండా చికిత్స అందించి వ్యాదుల నియంత్రణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.పశువులకు టీకాలు,వైద్య పరీక్షలు,చికిత్సలు నిర్ణీత సమయంలో అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,గ్రామ ప్రాంతాల్లో పశువైద్య సేవలకు ఎక్కువగా ఆధారపడే రైతులకు ఆసుపత్రి సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని,పశువులకు వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని పశువైద్య కేంద్రాన్ని సంప్రదించేలా వారికి సూచనలు ఇవ్వాలని, పశువుల ఆరోగ్య పరిరక్షణపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ఆసుపత్రికి వచ్చే రైతులు,పశు వుల యజమానులకు వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని,ప్రతి కేసును నమోదు చేసి,అవసరమైన చికిత్సను సకాలంలో అందించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ పాండు, తిమ్మాజిపేట సర్పంచ్ కవిత,మండల స్థాయి అధికారులు, పశు వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను

## ఘనంగా నిర్వహించాలి

ప్రశంసాపత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈనెల 15 నుంచి అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేసేందుకు నిర్ణయించినందున సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కొత్తగా చేయూత పెన్షన్లను కూడా అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకు ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు- చేయడం జరిగిందన్నారు. పెన్షన్ల కోసం ఇదివరకు దరఖాస్తు చేసుకున్న వాళ్లు ప్రస్తుతం కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈనెల 31వ తేదీలోగా అర్హులైన వారందరూ పెన్షన్ల కోసం సంబంధిత వెబ్సైట్లో ఆనన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన ధ్రువపత్రాలను జారీ చేయడంలో అలసత్వం చూపకుండా నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులకు మెరుగైన

## పోషకాహారం అందించాలి

సకాలంలో సరఫరా అవుతున్నదా,అర్హులైన పిల్లలకు నిర్ణీత పరిమాణంలో పంపిణీ చేస్తున్నారా,పంపిణీ వివరాలను రికార్డుల్లో నమోదు చేస్తున్నారా అనే అంశాలను తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అర్హులైన ప్రతి చిన్నారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేరేలా చూడాలని,గర్భిణీల కు,బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు తెలుసుకుని తల్లీ బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం ఎంతో కీలకమని గర్భిణీలు,బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కు అందుతున్న సేవలలో నిర్లక్ష్యం వహించరాదని చిన్నారుల ఆరోగ్యం,పోషకాహారం,ప్రాథమిక విద్య, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఇంచార్జ్ సంక్షేమ శాఖ అధికారి పాండు, మండల స్థాయి గ్రామ సర్పంచ్ కవిత తదితరులు ఉన్నారు.

### వేరుశనగ నూనె ప్రాసెసింగ్ యూనిట్‌కు

## స్థలం కేటాయించాలి



కేటాయించాలని వారు కోరారు.దీనిపై తహసీల్దార్ తిరుపతయ్య మాట్లాడుతూ. మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు- కలెక్టర్‌కు తెలిపారు. వీలైనంత త్వరగా ఆ స్థలాన్ని సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌కు కేటాయించాలని కలెక్టర్ తహసీల్దార్‌ను ఆదేశించారు. అదేవిధంగా వేరుశనగ నూనె ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు-కు కూడా అనువైన స్థలాన్ని కేటాయించాలని సూచించారు.స్థలం కేటాయించే వరకు ప్రస్తుత సీజన్‌లో ఉన్న భవనంలోనే సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌ను కొనసాగించాలని మహిళా సమాఖ్య సభ్యులకు కలెక్టర్ సూచించారు.

**మహిళా సంఘాల కార్యకలాపాలపై ఆరా**

అనంతరం మండలంలోని స్వయం సహాయక సంఘాల నిర్వహణ, బ్యాంకు రుణాలు, ఎన్‌పీఏ, కిశోర బాలికల సంఘాల ఏర్పాటు-, వీఓ భవనాల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసు కున్నారు.మం డలంలో నిర్మాణంలో ఉన్న వీఓ భవనాలను మరో 20 రోజుల్లోపు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే 'మై వన్' సాంకేతికతను వినియోగించి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

**వీఓ భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్**

మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో కొనసాగుతున్న వీఓ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనులను త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ వెంకట్ రాములు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, ఎంపీడీవో సాయి లక్ష్మీ, మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

# మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య
### డాక్టర్ కనికే ప్రియాంకకు ఘన నివాళి



**గద్వాల ఆగస్టు 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్‌లో మృతి చెందిన మెడికో విద్యార్థిని డాక్టర్ కనికే ప్రియాంకకు మెడికల్ విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో శంకర ప్రభాకర్ (టీపీఎఫ్),పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ,డాక్టర్ కనికే ప్రియాంక మృతి తీవ్ర విషాదాన్ని కలిగించిందన్నారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న మెడికల్ విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఆమె మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి,వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రియాంక మృతికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కారణమైన వారిని గుర్తించి,ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. నేరం రుజువైన వారిపై చట్టపరమైన కఠిన శిక్షలు విధించాలని,బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. మెడికల్ కళాశాలలు,హాస్టళ్లలో విద్యార్థినుల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టళ్లలో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. డాక్టర్ కనికే ప్రియాంక కుటుంబానికి న్యాయం జరిగే వరకు విద్యార్థులు ఐక్యంగా పోరాడుతారని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్,నాగన్న,మణికంఠ,రాజశేఖర్ గుజ్జురాల్,విజయ్, భరత్, సాయికుమార్‌తో పాటు మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### – విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్‌నగర్, ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
పాఠశాలల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మంగళవారం నవాబ్‌పేట మండలంలోని కారుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నవాబ్‌పేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. ముందుగా కారుకొండ జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన ఆయన పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల్లో పిచ్చిమొక్కలు, పొదల తొలగింపు పనులను పరిశీలించారు. పాఠశాల ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య పనులను నిరంతరం చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక వసతులను పరిశీలించిన ఆయన, అవసరమైన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థులతో కలిసి భోజనం:**
నవాబ్‌పేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాభ్యాసం, వసతులు, భోజనం తదితర అంశాలపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు సేకరించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఆయన భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్య, వసతి, భోజనం తదితర సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలు, అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.
కారుకొండ పర్యటనలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. కేజీబీవీ తనిఖీ సందర్భంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ, ఎంపీఓ, స్పెషల్ ఆఫీసర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక నిఘా

### – పాములు, విషపురుగులకు ఆవాసంగా మారకుండా పటిష్ట చర్యలు : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పాములు, విషపురుగులు సంచరించేందుకు అవకాశం లేకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మంగళవారం వసతి గృహాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై అన్ని సంక్షేమ శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని గదులు, వంటశాలలు, మరుగుదొడ్లు, భవనాల పరిసరాలు, ఇతర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. వసతి గృహాల చుట్టుపక్కల చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, పొదలు, నిల్వ నీరు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు వ్యర్థాలను సక్రమంగా తరలించేలా చూడాలని ఆదశించారు. ముఖ్యంగా పాములు, ఇతర విషపురుగులు దాగందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. పాముకాట్ల నివారణకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, వసతి గృహాల భవనాల చుట్టూ పరిశుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా రాత్రి వేళల్లో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వసతి గృహాలను అధికారులు తరచూ తనిఖీ చేసి పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# పాము కాటుకు గురైన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలి

### – వైద్యులను ఆదేశించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్‌నగర్, ఆగస్టు 11( ప్రజా జ్యోతి బ్యూరో ):**
పాము కాటుకు గురైన విద్యార్థికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వైద్యులను ఆదేశించారు. దేవరకద్రలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి పాము కాటుకు గురై మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ మంగళవారం ఆసుపత్రిని సందర్శించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు అందుతున్న చికిత్స వివరాలను సమీక్షించారు. విద్యార్థి చికిత్సకు స్పందిస్తున్నాడని, ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థిని నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంచి, అవసరమైన అన్ని వైద్య సేవలను అందించాలని మధుసూదన్ నాయక్ సూచించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, చికిత్సలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు.

# పాల్లెపాడుకి గ్రామానికి ఎయిర్‌టెల్ టవర్ వేయాలి




**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 11:**
జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ కూడలి నందు ఉన్న ఎయిర్ టెల్ వైఫై జిల్లా ప్రధాన కార్యాలయం స్టోర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సుమలత మేడంని మర్యాద పూర్వకంగా కలిసి పల్లెపాడు గ్రామంలో ఎయిర్ టెల్ ఫోన్ నెట్వర్క్ సమస్యలు వినిపించిన పల్లెపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ రమేష్,మౌర్యఅలాగే పల్లెపాడు గ్రామ పంచాయతీ పరిధిలో టవర్ ఏర్పాటు చేసి సిగ్నల్ నెట్వర్క్ సమస్యలు తీర్చమని తెలుపగా వెంటనే తమ ఉన్నత స్థాయి అధికార యంత్రాంగంకు ఫోన్ ద్వారా మరియు మెయిల్ రూపంలో సమాచారం అందించడం జరిగింది. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నర్వలో పశువులకు రోగనిరోధక టీకాలు

**నర్వ ఆగస్టు 11 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండల పశు పోషకులకు, జంతు ప్రేమికులకు పశువైద్యాధికారుల విజ్ఞప్తి.బుధవారం రోజు నర్వ గ్రామంలో ఆవులు ఎద్దులకు లంపి స్కిన్ ( ముద్దచర్మ వ్యాధి) టీకా లు మరియు గొర్రెలకు మూతి రోగం ( నీలి నాలుక) టీకాలు వేయబడును ఓటీపీ మరియు రిజిస్ట్రేషన్ కోసం రైతులను వారి ఆధార్ కార్డులు, మొబైల్ ఫోన్లు తీసుకురావాలని తెలిపారు, ఈ అవకాశాన్ని మండలంలో నా గ్రామాల పశువుల మేకల గొర్రెల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# సమస్యల సుడిగుండంలో కస్తూర్బా పాఠశాల చిన్నంబావి

## బాలికల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి: కురువ చిన్న మల్లయ్య







చిన్నంబావి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి)

చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికలకు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. క్లాస్‌రూమ్‌లకు సమీపంలోనే నెలల తరబడి మురుగునీరు నిలిచిపోవడం, మరుగుదొడ్లు బ్లాక్ కావడం, నీటి సరఫరా సైతం నిలిచిపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యలు అధికారుల దృష్టికి వెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం పాఠశాలను సందర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య సమస్యలను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థినులు చదువుతున్నారు. 30 మరుగుదొడ్లలో ఎనిమిది బ్లాక్ కావడంతో మురుగునీరు బయటకు వెళ్లడం లేదు. డ్రైనేజీ పైపులైన్ పగిలిపోవడంతో సుమారు మూడు నెలలుగా మురుగునీరు పాఠశాల పరిసరాల్లోనే నిలిచిపోతున్నట్లు సిబ్బంది తెలిపారు. దుర్వాసనతో పాటు దోమలు, పాములు, తేళ్ల సంచారం విద్యార్థినులను భయాందోళనకు గురిచేస్తోందని మల్లయ్య అన్నారు. నీటికీ ఇబ్బందులే

స్టార్టర్, బోరు మోటారు దెబ్బతినడంతో నాలుగు రోజులుగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యార్థినుల అవసరాల కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్, ఎస్‌ఓ సుజాత తెలిపారు. మరమ్మతుల అనంతరం నీటి సరఫరా పునరుద్ధరించినట్లు వివరించారు.

శాశ్వత పరిష్కారం అవసరం విద్యార్థినుల ఆరోగ్యంతో చెలగాటం ఆడకుండా అధికారులు వెంటనే స్పందించాలని కురువ చిన్న మల్లయ్య డిమాండ్ చేశారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించి, మరుగుదొడ్లను వినియోగయోగ్యంగా మార్చాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ సింగరాజు బీసన్న, బీజేపీ నాయకులు పల్లె మద్దిలేటి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అవంచ పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- గర్భిణీల నెలవారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్





నాగర్ కర్నూల్ ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )

నాగర్ కర్నూల్ నియోజకవర్గం, తిమ్మాజీపేట మండలంలోని అవంచ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మందుల లభ్యత తదితర అంశాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి ఏఎంసి వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను, గర్భిణీలకు నిర్వహిస్తున్న నెలవారీ ఏఎంసీ పరీక్షల వివరాలు, ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షలు, ఆరోగ్య నివేదికలు, వారికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య పరీక్షలు, మందులు, సూచనలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే చికిత్స కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన బాలికతో కలెక్టర్ మాట్లాడి ఆమెకు ఉన్న ఆరోగ్య సమస్యల వివరాలను బాలిక తల్లి తో అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందిస్తున్న చికిత్స, వైద్యుల సూచనలు, అవసరమైన మందుల వివరాలపై సంబంధిత వైద్యులను ప్రశ్నించారు. రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు, వైద్య సిబ్బంది పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను ఓపికగా విని అవసరమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

అనంతరం ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందులు, వినియోగిస్తున్న మందులు, అత్యవసర మందుల నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత ఏర్పడకుండా ముందస్తుగా అవసరాలను గుర్తించి సంబంధిత అధికారులకు నివేదించి అవసరమైన మందులను తెప్పించుకోవాలనిసూచించారు.

అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో రోజువారీగా నిర్వహిస్తున్న ఓపీ వివరాలు, వైద్య సేవలు పొందుతున్న రోగుల సంఖ్య, అందిస్తున్న చికిత్స తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, ప్రతిరోజూ అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు కీలకమైన వైద్య సేవల కేంద్రాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరికీ అవసరమైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఎమ్. ఆద్యకు 'సిల్వర్ మెడల్'



నర్వ ఆగస్టు 11 ప్రజా జ్యోతి

హైదరాబాద్ లో చంపాపేట్ లో మందా బాల్‌రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఆగస్టు 9న నిర్వహించిన "మొదటి జె ఎస్ కె నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ - 2026" పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన యం.ఆద్య ( అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 'సిల్వర్ మెడల్' (సిల్వర్ పతకం) సాధించింది. నేషనల్ లెవెల్ పోటీలలో భాగంగా జరిగిన 'కుమిటే' (కుమార్) విభాగంలో నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన యం.ఆద్య తన ప్రత్యర్థులపై విజయం సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మక్తల్ లోని కరాటే శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవంలో మాస్టర్లు విజేతకు సర్టిఫికేట్ మరియు సిల్వర్ పతకాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో షాటోకాన్ ) కరాటే ఫౌండర్ ఒ చీఫ్ సలామ్ బిన్ ఉమర్ సర్ (సలాం), మాస్టర్లు సలీమ్ మాస్టర్ సలీం), అంబరీష్ (మాస్టర్ అంబ్రిష్), మాయ ( తదితర ప్రముఖ కరాటే మాస్టర్లు పాల్గొని, ప్రతిభ చూపిన క్రీడాకారులను కొనియాడారు.

# నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు : ఏవో



చిన్నంబావి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి)

చిన్నంబావి మండల కేంద్రంలో నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు, నిషేధిత లేదా కాలం చెల్లిన క్రిమిసంహారక మందులను విక్రయించే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ హెచ్చరించారు. చిన్నంబావి మండల కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణదారులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లకు సీడ్ యాక్ట్--1966, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్ యాక్ట్--1968 నిబంధనలపై అవగాహన కల్పించారు. దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, ఇన్వాయిసులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను నిర్ణయించిన ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు రైతులకు విక్రయించరాదన్నారు. కాలం చెల్లిన, నిషేధిత పురుగుమందులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించకూడదని స్పష్టం చేశారు. దుకాణాల్లో స్టాక్ బోర్డు, ధరల పట్టికలను రైతులకు స్పష్టంగా కనిపించేలా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు తప్పనిసరిగా బిల్లులు అందజేయాలని సూచించారు. ముఖ్యంగా యూరియా, డీఏపీ తదితర ఎరువుల కొనుగోలుతోపాటు ఇతర ఉత్పత్తులను బలవంతంగా అంటగట్టే విధంగా లింక్ ప్రొడక్టులు ఇవ్వకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన డీలర్లపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డాకేశ్వర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖకు చెందిన ఏఈవోలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి చికిత్స శిబిరం



నాగర్ కర్నూల్ : 11 ఆగస్ట్ (ప్రజా జ్యోతి) జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ రామకృష్ణ టాకీస్ రోడ్డులో గల శోభ ఆప్టికల్ ఉదయం 0:09గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈశిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి,క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి,మహబూబ్ నగర్లో ఉచిత ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు,సాధారణ పరీక్షలు,ప్రతిరోజు నిర్వహిస్తారని శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 లో సంప్రదిం చాలనికోరారు.